కర్నూలు । నంద్యాల
వార్త
20 జనవరి , 2024 శనివారం పేజీలు 4

# రూ. కోటీ ఖర్చుతో పురాతన భవనానికి సరికొత్త రూపు..!

**- అభివృద్ధి ఏదని ప్రశ్నించేవారికి ఈభవన నిర్మాణం నిలువేత్తు నిదర్శనం : ఆర్థికశాఖ మంత్రి బుగ్గన**

**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధిః** అభివృద్ధి లేదని విషప్రచారం చేసే ప్రతిపక్షాలకి నంద్యాల జిల్లాలో పునరుద్దరించిన వారసత్వ సబ్ కలెక్టరు కార్యాలయ భవన పునర్‌నిర్మాణం సమాధానమని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. 1896లో కట్టిన సబ్ కలెక్టరు భవనం ఆ తరువాత స్వాతంత్ర్యానికి పూర్వం 1915 బ్రిటీష్ హయాంలో మరమ్మత్తు పనులు చేశారన్నారు. ఆ తరువాత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అసాంఘీక కార్యకలాపాలకు, కంపచెట్లు, కుక్కలు, పందులకు అవాసంగా పూర్తిగా కూలిపోయే స్థితికి భవనం చేరిన సంగతి నంద్యాల ప్రజలకు తెలుసన్నారు. ఇన్నిసంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి



వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సబ్ కలెక్టరు కార్యాలయ భవనాన్ని పునర్నిరాణం చేసిందన్నారు. ఈసందర్భంగా ఆయన స్థానికులతో కలిసి భవనాన్ని ప్రారంభించారు. కోటి రూపాయలతో 6 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్ అండ్ బి శాఖ అద్భుతంగా నిర్మిచిందన్నారు. భవనం చుట్టు ఐదు ఎకరాల స్థలానికి సంబంధించి ల్యాండ్ స్కేపింగ్ ద్వారా తోటలా మార్చనున్నట్లు మంత్రి బుగ్గన తెలిపారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని నేతృత్వంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తు పరిపాలన అందించడాన్ని మంత్రి బుగ్గన అభినందించారు. నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేసిందని మంత్రి పేర్కొన్నారు. రూ.500 కోట్లతో నంద్యాల్లో మెడికల్ కళాశాల ఏర్పాటు, నంద్యాల నుండిచ కొల్లాపూర్ ఆత్మకూరు మీదుగా హైదరాబాద్ వెళ్లె

2లో

## వలస బాట పడుతున్న పేదలు..

# ఖాళీ అవుతున్న గ్రామాలు..!

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంలో చేసిన పనికి వేతనాలు ఇవ్వకపోవడంతో గత్యంతరం లేక పేదలు వలస బాట పడుతున్నారు. గ్రామంలో పని ప్రారంభించి ||వారాలైనా ఉపాధి వేతనాలు నేటికీ చెల్లించలేదని మేము ఎలా బ్రతకాలని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు**

**ఆదోని రూరల్, జనవరి19, ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంలో చేసిన పనికి 3నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో గత్యంతరం లేక పేదలు వలస బాట పడుతుండడంతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె లింగన్న విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని మదిరె గ్రామంలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. ఈ గ్రామంలో పని ప్రారంభించి 11వారాలైనా ఉపాధి వేతనాలు నేటికీ చెల్లించలేదని మేము ఎలా బ్రతకాలని కూలీలు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వలన చేయడానికి పనులు లేక నవంబరు నుండే హైదరాబాద్, గుంటూరు, బెంగళూరు తదితర ప్రాంతాలకు వలసలు వెళ్లడం జరిగిందన్నారు. అధికారులు మాత్రం వలసలు వెళ్లొద్దు.. పనులు



కల్పిస్తామని హామీ ఇచ్చారు..కానీ ఎక్కడా వలసలు ఆగే పరిస్థితి లేదన్నారు. ఉన్న ఊరిలో ఉపాధి ద్వారా భరోసా కల్పించాల్సిన ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా నీరుగారుస్తుందని విమర్శించారు. మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని కరువు పరిస్థితుల వల్ల అదనంగా 100రోజులు పనిదినాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.600లు వేతనం ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో 2024ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.




• వివరాలు 2లో

- అంగన్‌వాడీ జీతాల పెంపుపై ప్రభుత్వం దాటవేత..
- అన్ని ఇచ్చాం.. జీతాలు పెంపు మాత్రం అడక్కండి..
- ఎస్మా బేఖాతర్.. సమ్మె విరమించమని మెమోలు..
- గర్భిణులకు, బాలింతలకు, పసిపిల్లలకు అందని పౌష్టికాహారం..

న్యాయమైన సమస్యలను పరిష్కారించాలని గత 40 రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు సంబంధించి జీతాల పెంపుపై ప్రభుత్వం మాత్రం ఆ ఒక్కటీ అడక్కు అనే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది.. జీతాల పెంపు పట్ల సుముఖత వ్యక్త పరచకుండా.. దానిని దాటవేసే పద్ధతిలో ప్రభుత్వం చూస్తోందని అంగన్‌వాడీ నేతలు అభిప్రాయ పడుతున్నారు.. దీంతో సమ్మెను విరమించాలని జీతాలు పెంచేందుకు ర్రాష ప్రభుత్వం ప్రస్తుతానికి సిద్ధంగా లేదని, జూలై నెలలో పెంచుతామని, ప్రస్తుతానికి ఆ ఒక్కటీ అడగొద్దని ర్రాష కెబినెట్ కమిటీ తేల్చి చెప్పింది.. అయితే జూలై నెలలో ఎంత పెంచుతారనేది లిఖిత పూర్వకంగా ఇవ్వాలని యూనియన్ నాయకులు పట్టు పట్టడంతో చేస్తున్న చర్చలు విఫలమయ్యాయి.. దీంతో యధావిధిగా సమ్మెను కొనసాగించేందుకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్సు యూనియన్ నిర్ణయించి ముందుకు సాగుతోంది.. అలాగే ర్రాష ప్రభుత్వం విధించిన ఎస్మా అ్రసాన్ని కార్యకర్తలు భేఖాతార్ చేయడంతో అధికారులు చార్జీ మెమోలను పంపించారు.. వాటిని అందుకోవటానికి నిరాకరించడంతో మెమోలను అంగన్‌వాడీ కార్యకర్త ఇల్లు గానీ. కేంద్రాలు గానీ, సచివాలయాల వద్ద గాని వాటిని ఐసిడియస్ అధికారులు అంటించారు.. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వంతో తెగే వరకు లాగటం మంచిదేనా అంటూ కొంతమంది కార్యకర్తలు సందిగ్ధంలో పడ్డారు..




**కోసిగి, ప్రభాతవార్త :**

## 21న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు నందికొట్కూరుకు రాక..

**నందికొట్కూరు, జనవరి 19, ప్రభాతవార్త :**



ఈనెల 21వ తేదీన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి నందికొట్కూరులో నిర్వహించే బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్నారని నంద్యాల జిల్లా బిజెపి కార్యదర్శి గూడూరు రవికుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బిజెపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగట్టేందుకు, రానున్న ఎన్నికల్లో విధివిధానాలను కార్యకర్తలకు వివరించేందుకు బిజెపి నాయకులు వస్తున్నారని, ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాయకులు కృష్ణ, రాంబాబు, శ్రీకాంత్‌రావు, వేణు, రాముడు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల స్పందన..

**అర్జీలను సకాలంలో పరిష్కరించండి - డీఆర్ఓ మధుసూదన్ రావు**



**కర్నూలు, జనవరి 19, ప్రభాతవార్త :** ఉద్యోగుల స్పందనలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె మధుసూదన్ రావు జిల్లా అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఉద్యోగుల స్పందన కార్యక్రమంలో ఉద్యోగుల నుండి జిల్లా రెవెన్యూ అధికారి కె మధుసూదన్‌రావు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఉద్యోగుల స్పందనలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పరిష్కారానికి వీలులేని అర్జీలకు ఏ కారణంతో పరిష్కరించలేక పోయామో తెలుపుతూమఎండార్స్మెంటును అర్జీదారునికి ఖచ్చితంగా అందజేయాలని డిఆర్ఓ సంబంధిత అధికారులకు సూచించారు. ఒకవేళ అర్జీలను జిల్లా స్థాయిలో కాకుండా ఆ పై అధికారులు పరిష్కరించాల్సి ఉంటే వాటిని పై అధికారులకు ఫార్వర్డ్ చేయాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్లో ఉద్యోగులు వారి సమస్యలను సమర్పించినారు అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రాతన కొత్తూరులో.. దారుణం..!

**- ఆస్తి కోసం కన్నతల్లిని హత్య చేసిన కసాయి కొడుకు**

**తుగ్గలి,జనవరి 19, ప్రభాతవార్త**

ప్రస్తుత కాలంలో ఆస్తి ఐశ్వర్యాలకు ఇచ్చే విలువ మానవ సంబంధాలకు,పేగు బంధాలకు ఇవ్వడం లేదు. ఆస్తి కోసం కుటుంబ సభ్యులనే అత్యంత దారుణంగా హత్యలు చేస్తున్నారు. కుటుంబ సభ్యుల కంటే బయటి వ్యక్తులే చాలా మేలు అనడానికి ఈ సంఘటననే నిదర్శనం. ఆస్తి కోసం కన్నతల్లిని హత్య చేసిన దారుణ ఘటన తుగ్గలి మండలం రాతన,కొత్తూరు గ్రామాల్లో



శుక్రవారం చోటు చేసుకుని స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల ప్రకారం తుగ్గలి మండలం రాతన కొత్తూరు గ్రామానికి చెందిన పుచ్చర్లపల్లి లక్ష్మీదేవి(45)కు ఒక కుమార్తె,ఒక కుమారుడు సంతానం. పుచ్చర్లపల్లి లక్ష్మీదేవి భర్త కృష్ణారెడ్డి గతంలో మృతిచెందారు. లక్ష్మీదేవికి ఒక కూతురు,ఒక కుమారుడు కూతురికి వివాహమైంది. కుమారుడు లిఖీత్ కుమార్‌రెడ్డికి వివాహం కాలేదు. అయితే లిఖీత్ కుమార్‌రెడ్డి గత కొన్ని నెలలుగా ఆస్తి కోసం తల్లితో గొడవ పడుతున్నాడు. అతని వేధింపులు భరించలేక పోయిన లక్ష్మీదేవి గత కొద్దిరోజులుగా తన తల్లిదండ్రుల వద్ద గుర్రెడ్డి హనుమంతమ్మ, రాఘవేంద్రల వద్ద ఉంటుండేదని అయితే లిఖీత్ కుమార్‌రెడ్డి తన తల్లిని ఇంటికి తీసుకెళ్లి అతని పెద్దనాన్న లింగారెడ్డి ప్రోత్సాహంతో శుక్రవారం ఆస్తి కోసం తన ఇంటి వరండాలో పొలంలో గుంటుక పాసే ఇనుపరాడ్డుతో లక్ష్మీదేవి తలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. లక్ష్మీదేవి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లిఖీత్ కుమార్‌రెడ్డి అతని పెద్దనాన్న లింగారెడ్డిలపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## నందికొట్కూరులో ఆర్థర్ ఔట్-సుధీరు ఇన్?

**నంద్యాల, జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి**





వైసిపి పార్టీలో ఎప్పుడు ఎవరిని టికెట్టు వరిస్తుంది.. ఎవరు అందులో నుండి తొలగిపోతారో అంతు చిక్కని ప్రశ్నిగా మారింది. ముఖ్యంగా నాయకుల మీద ప్రజల్లో అసంతృప్తి ఉందనే నేపంతో.. వారికి టికెట్టు నిరాకరిస్తున్నారు. దీనికి తోడుచాలా ఎస్సి నియోజక వర్గాల్లో అక్కడున్న శాసన సభ్యుడి కంటే ఇంచార్జిగా కొనసాగే వారిదే అదిపత్యము అదికంగా ఉంటుంది. దీనితో 5సంవత్సరాల వరకు కొనసాగిన శాసన సభ్యుడికి ఎలాంటి విలువ లేకుండా అక్కడున్న రెడ్డి చెప్పిన మాటే శాసనముగా కొనసాగే పరిస్థితి వచ్చిందటే మరి ఎన్ని ఎత్తు అడుగల అంబెత్కరు విగ్రహము ఏర్పాటు చేసిన ప్రయోజనము శూన్యమే అనే వాదనలు ఉన్నాయి. 5సంవత్సరాలు ప్రజల మధ్య ఉండి. వివిద ప్రభుత్వం కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని మీరు కేటాయించిన టికెట్టుతో గెలిచి మీబాటలో 5ఏండ్లు కొనసాగిన మీ శాసన సభ్యుడిపై మీకు నమ్మకము ఎలా అనే వాదనలు ఉన్నాయి. అలాంటిదే నంద్యాల జిల్లా నందికొట్కూరు వైసిపి శాసన సభ్యుడు ఆర్థర్ విషయంలో జరిగింది.వివరాలోకి వెల్లితే 2019కంటే వైసిపి పార్టీ అద్యక్షలు జగన్ చేసిన పాదయాత్ర మొదలు అన్నింటా .జగన్ వెంట నడిచిన వ్యక్తి ఆర్థర్ అందుకు బదులుగా అయనకు నందికొట్కూరు వైసిపి టికెట్టు కేటాయించారు.నాడు ఆయన బారీ విజయంతో శాసన సభ్యునిగా ఎన్నిక కావడము జరిగింది.అయితే గెలిచిన తర్వాత అక్కడున్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సిద్ధార్థరెడ్డిని అసెంబ్లీ ఇంచార్జిగా ఏర్నాటు చేశారు. దీనితో ప్రజల చేత ఎన్నుకున్న విద్యావంతుడు ఆర్థర్ ప్రజల మధ్య చులకన అయ్యాడు. ప్రతి విషయంలో ఎంఎల్ఎకు అడ్డు పడుతూ అయన చెప్పిందే జరుగాలనే లక్ష్యంతో ఆర్థర్‌ను ప్రజల పట్ల సులకన భావము వచ్చేవిదముగా తయారు చేశారు. అయితే విద్యావంతుడైన అర్థర్ చాలా వరకు హుందాగా వ్యవహరిస్తు వచ్చాడు. ఒకానొక సమయంలో ఇద్దరి మధ్య ఘర్ష వాతావరము ఏర్పడటముతో జరిగింది. అయితే ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాలు జిల్లాలోనే నందికొట్కూరు మొదటి స్థానము నిలిచింది. కాని చివరకు జరిగింది ఇదూ మరీ? ఇటీవల ఈ నియోజక వర్గ ఇంచార్జి సిద్ధార్థరెడ్డి మాజీ యంయల్ఎ లబ్ది వెంకటస్వామిని జగన్ ముందు ప్రవేశ పెట్టారు అయితే పలితము శూన్యమే అయింది. అయితే ఉన్నటుండి కొతంత వ్యక్తి తెరమీదకు రావడముతో జరిగింది. అయనే డాక్టరు సుధీరు.ఈయన సొంత గ్రామం పులివెందుల వద్ద ఉన్న నల్లపోరెడ్డిపల్లి అంటే పార్టి అద్యక్షునికి ఎంతో చనువుగా ఉంటారో మీరే అర్థము చేసుకోవాలి. ఈ సుధీరు కేవలము తన సొంత నియోజక వర్గంలో ఒక చిన్న గ్రామానికి చెందిన వ్యక్తి కావడముతో పాటు నాటి ఉమ్మడి కర్నూలు జిల్లా నేటికి నంద్యాల జిల్లాలోని శ్రీశైలం నియోజక వర్గంలో ఉన్న సున్నిపెంట గ్రామంలో సుధీరు తండ్రి నాగభూషనము ఇంజనీరుగా పని చేశాడు. అక్కడే సుధీరు జన్మంచాడు ఈయన ప్రాదమిక విద్యనుండి ఒకటవ తరగతి నుండి ఇంటరు వరకు శ్రీశైలంలోని సున్నిపెంటలోనే సాగింది.అటు తరావ్త కర్నూలు మెడికల్ కాలేజిలో యంబిబియస్‌పూర్తి చేసి 11 ఏళ్ల పాటు కర్నూలోల వైద్య సేవలు అందించారు. అనంతము హైదరాబాబు, చైన్నెలో ఎపివన్ పేరుతో పెయిన్ హెల్త్ సెంటరు ప్రారంబించి వేలాది మందికి శస్త్రచికిత్సలు చేశాడు.అందుకే వైసిపి అదిష్టానము డాక్టరు సుధీరుకు నందికొట్కూరు అసెంబ్లీ టికెట్టు ఇచ్చారుచ.దీనితో నిన్నమొన్నటి వరకు ఉన్న ఆర్థర్ ఔట్ అయ్యాడు. సుధీరు రంగ ప్రవేశము చేయబోతున్నాడు.

# అక్రమ ఓట్ల తొలగింపులో నిర్లక్ష్యంపై.. జేసీ ఆగ్రహం

- కాటసాని బంధువు దస్తగిరిరెడ్డి స్థానికుడేనా అని బీఎల్ఓ, తహసీల్దార్‌ను ప్రశ్నించిన జేసీ
- కాదని నీళ్లు నమిలిన మండలాధికారులు
- మరి తొలగించడానికి సమస్యేంటి...?
- నిబంధనల ప్రకారం వ్యవహరించండంటూ జేసీ ఆదేశం



**గడివేముల, జనవరి19, ప్రభాతవార్త;** అక్రమ ఓట్ల తొలగింపులో నిర్లక్ష్యంపై జేసీ నారపురెడ్డి మౌర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటసాని బంధువు దస్తగిరిరెడ్డి స్థానికుడేనా అని బీఎల్ఓ, తహసీల్దార్‌ను జేసీ ప్రశ్నించారు. సమాధానం చెప్పేందుకు కాసేపు మండల అధికారులు నీళ్లు నమిలారు. వెంటనే తొలగించాలని జేసీ వారిని ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. బూజునూరు పంచాయతీని వైకాపా నాయకులు అక్రమ ఓట్లమయంగా మార్చారని టీడీపీ మండల నాయకులు పంట రామచంద్రారెడ్డి జేసీకి ఫిర్యాదు చేశారు. మండలంలో ఎక్కడా లేనివిధంగా బూజునూరు పంచాయతీకి ఓటర్ల జాబితాను వైకాపా నాయకులు అక్రమ ఓట్లతలో నింపేశారని ఆరోపించారు. శుక్రవారం మండలవ్యాప్తంగా పోలింగ్ బూత్‌ల సందర్శనకు వచ్చిన కర్నూలు జేసీ, నంద్యాల జిల్లా ఎన్నికల ప్రత్యేకాధికారి నారపురెడ్డి మౌర్యకు ఈ మేరకు ఆయన ఫిర్యాదు చేశారు. కాటసాని బంధువుల మలికిరెడ్డి దస్తగిరిరెడ్డికి ఏకంగా స్థానిక వైకాపా నాయకుడి ఇంటి నంబర్ ఆధారంగా ఓటుహక్కు కల్పించడం అన్యాయమన్నారు. దశాబ్దాల క్రితం వలసపోయి చిరునామాను సైతం మార్చుకున్న వారి ఓట్లను ఇంకా జాబితాలో కొనసాగిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తహసీల్దార్, బీఎల్వో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని జేసీకి తెలిపారు. స్పందించిన జేసీ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

## కోవిడ్ పాజిటివ్ కేసు నిర్ధారణ

**కర్నూలు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్తః**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కోవిడ్ కేసులు గడిచిన 24 గంటల్లో 40 మందికి పరీక్షలు నిర్వహించగా 1 కోవిడ్ కేసు నిర్ధారణ అయినట్లు డాక్టర్లు తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటిస్తే కోవిడ్‌ను దూరం చేయవచ్చున్నారు. మాస్కులు, శానిటైజర్లు వాడుతూ దూరం పాటించాలని వైద్యులు తెలిపారు.

## ఏఆర్ సిబ్బంది వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**-విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు దిశానిర్దేశం**

**నంద్యాల క్రైం, జనవరి 19, ప్రభాతవార్తః**



నంద్యాల జిల్లా సాయుధ పోలీసుల బలగాలు ఏర్పాటుచేసిన మొబులైజేషన్ ప్రారంభ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయం ఎదురుగా గల మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. చట్టపరిధిలో జరుగుతున్న మార్పులు, శాంతిభద్రతలు, కొత్తగా తలెత్తే సమస్యల పట్ల అవగాహన కలిగిఉండాలని, వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని నిరంతరం వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రాబోయే అవరోధాలను అధిగమించే విధంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. సాయుధ పోలీసుల బలగాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పోలీస్‌శాఖకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఏఆర్ సిబ్బందికి ప్రతియేటా మొబులైజేషన్ కార్యక్రమం అనేది ఒక రెప్రజెంట్‌కోర్సు లాంటి విధుల్లో మెరుగుపరిచేందుకు నైపుణ్యం, ఫిజికల్ ఫిట్‌నెస్ మెరుగుపరచడం జరగాలని తెలిపారు. ఉద్యోగంలో చేరేముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తుచేసుకుంటూ సమర్థవంతంగా తీర్చిదిద్దేదుంకు మొబులైజేషన్ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. ఏఆర్ పోలీసులు విధి నిర్వహణలో సవాళ్ళతో కూడుకున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఏఆర్ డిఎస్పీ రంగముని, డిపిఓ నిజాముద్దీన్, సూపరింటెండెంట్ ఖాదర్‌వలి, సుధాకర్, శ్రీనివాసులు, మంజునాథ్, ఆర్ఐలు పాల్గొన్నారు.

## విద్యార్థుల మౌలిక వసతులు మెరుగుపరచటమే.. మొదటి ప్రాధాన్యత

**- రాయలసీమ యూనివర్శిటి నూతన వైస్ ఛాన్స్‌లర్**

**కర్నూలు విద్య, జనవరి 19, ప్రభాతవార్తః**



రాయలసీమ విశ్వ విద్యాలయ నూతన వైస్ ఛాన్సులర్‌గా (ఉపకులపతి) సుధీర్ ప్రేమ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. యూనివర్శిటికి చేరుకున్న వీసీకి ఆర్‌యు రిజిస్ట్రార్, రెక్టార్ అధ్యాపకులు పూల బోకేలు అందజేసి స్వాగతం పలికారు. ముందుగా యూనివర్శిటిలోని అంబేద్కర్ విగ్రహానికి వీసి సుధీర్ ప్రేమ్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈబాధ్యతలు ఒమ్ముకాకుండా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించేలా పనిచేస్తానని తెలిపారు. విద్యార్థుల మౌలిక వసతులు మెరుగుపరచడం తన మొదటి ప్రాధాన్యతగా ఉంటుందని పేర్కొన్నారు. ఆర్‌యు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే తన కర్తవ్యం అన్నారు. రాయలసీమ యూనివర్శిటిలో విద్యార్థులు, అధ్యాపకుల, క్యాంపస్, హాస్టల్, భోజనం తదితర సమస్యలు ఉన్నట్లు తనకు తెలుసని వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఆర్‌యులో పనిచేస్తున్న అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సహకారంతో రాయలసీమకు తలమానికంగా యూనివర్శిటిని నిలుపుతానని చెప్పారు.

## యోగి వేమన గొప్ప సంఘ సంస్కర్త

**కర్నూలు, జనవరి 19, ప్రభాతవార్త :**

తెలుగు సమాజాన్ని చైతన్య పరిచిన యోగి వేమన గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికులు. ఆయన చెప్పిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో యోగివేమన జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన యోగివేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అత్యంత సులభంగా తేలికైన పదజాలంతో రచించిన వేమన పద్యాలు అన్ని తరాల ప్రజలు అంగీకరించడం ఆయన రచనల యొక్క గొప్పతనమన్నారు. యోగివేమన ప్రజాకవి అని, పామరులు, పండితులను అలరించిన ఆయన కవిత్వం ఎంతో గొప్పదన్నారు. వేమన విగ్రహారాధనకు, కులాలకు, మతాలకు అతీతమని అయన అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి అని అన్నారు. సమాజంలో ఉన్న దురాచారాలపై ఆనాడే తన పద్యాలతో ధైర్యంగా ఎదిరించాడని, కొన్ని మానవత్వంతో కూడిన రచనలు ఉన్నాయని అటువంటి గొప్ప కవి గురించి స్మరించుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ఆయన పద్యాలతో జీవిత సత్యాలను ప్రజలకు తెలియజేశారని, తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని తెలిపారు. అన్ని రకాల సమాజ పరిస్థితులకు అద్దం పట్టేలా వేమన పద్య రచనలు సాగాయని, ఇలాంటి కవి ఉండటం తెలుగు ప్రజలకు గౌరవప్రదమని తెలిపారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోడానికి వేమన పద్యాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# ఆ ఒక్కటీ అడక్కు..!

(మొదటి పేజీ తరువాయి ) : ముఖ్యంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు డిసెంబరు నెల 12వ తేది నుండి సమ్మె చేస్తుండడం అందరికి తెలిసిన విషయమే.. తమకు ఇస్తున్న జీతాన్ని పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా రూ.26వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ 11 డిమాండ్లతో సమ్మె చేస్తుండగా మొదటి చర్చల్లోనే రాష్ట్ర ప్రభుత్వం పలు డిమాండ్లకు ఒకే చెప్పింది.. అయితే జీతాల పెంపుదల జరిగితే తప్ప సమ్మె విరమించేది లేదని, అదే తమ ప్రధాన డిమాండ్ అంటూ అంగన్‌వాడీలు తెగేసి చెప్పుతున్నారు.. కాగా ప్రభుత్వం సైతం వెనక్కి తగ్గకుండా గత వారం క్రిందట వారిపై ఎస్మా అస్త్రాన్ని ప్రయోగించింది.. దీంతో జిల్లాలోని పలు ప్రాజెక్టుల పరిధిలోని కార్యకర్తలు కొంత మంది విధుల్లో చేరినట్లు తెలుస్తోంది.. మెజారిటీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెను బలంగా కొనసాగిస్తూనే విధుల్లో చేరిన వారిపై ఒత్తిడి చేస్తూ తిరిగి సమ్మెలోకి రావాలని కోరుతున్నారు.. అయితే తమ యూనియన్ నాయకుల ఒత్తిడికి తలవంచకుండా ఉద్యోగం పోతే కుటుంబ పోషణ కష్టమవుతుందన్న భయంతో వారు తమ కేంద్రాలకు వెళ్తుండగా, సమ్మె చేస్తున్న మరి కొందరు సందిగ్ధంలో పడ్డారు.. ఈ దశలో ఐసీడీఎస్ అధికారులు వారికి చార్జ్ మెమోలను పంపిస్తునే ఉన్నారు..

**మెమోలు పుచ్చుకోని అంగన్‌వాడీలు:**

నెలన్నర రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వ ప్రతినిధులు నచ్చచెప్పి నప్పటికి వినిపించుకోకపోవడంతో గత వారం రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా అస్త్రాన్ని ప్రయోగించింది.. అయినప్పటికీ మెజారిటీ కార్యకర్తలు వెరవకుండా ముందుకు సాగడంతో వారికి చార్జ్ మెమోలు పంపించారు.. కాగా వాటిని అందుకుంటే సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్న సలహాతో మెమోలు పుచ్చుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటుండగా వాటిని అంగన్‌వాడీ కార్యకర్తల ఇళ్ల వద్ద, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద, సచివాలయాల వద్ద అంటిస్తున్నారు.. యూనియన్ మాటకు కట్టబడి ముందుకు సాగలేక, సమ్మెను వీడి ఉద్యోగంలో చేరలేక, మెమోలు అందుకోక తర్జన, భర్జన పడుతున్నారు.. న్యాయ స్థానాలు ఇటీవల పలు అంశాల్లో ఇచ్చిన తీర్పుల మేరకు నోటీసులను కార్యకర్తల వాట్సాప్‌లకు పంపిస్తున్నారు..దీంతో అంగన్‌వాడీలు లోలోపల మదన పడుతున్నారు.. తమ నాయకుల భరోసాపై ముందుకు సాగుతున్నప్పటికీ మెమోలను స్వయంగా అందుకోలేక పోయినా వాట్సాప్‌లకు వచ్చినా, వారికి సంబంధించిన స్థలాల్లో అంటించినా, పత్రికా ప్రకటనలు చేసినా అందుకున్నట్లు లెక్క.. అలా జరిగిన పది రోజుల్లోగా లిఖిత పూర్వకంగా బదులు ఇస్తూ విధుల్లో చేరాలి.. లేదంటే ఇచ్చిన గడువు ముగిసిన వెంటనే ఉద్యోగం నుండి తొలగించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తెలుపుతున్నారు..

**ప్రభుత్వం ఆమోదించిన డిమాండ్లు:**

ఇది ఇలా ఉండగా అంగన్‌వాడీ కార్యకర్తలు విధించిన 11 డిమాండ్లలో 10 డిమాండ్ల పరిష్కారానికి ఆమోదం చేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణరెడ్డి, తదితరులు ప్రకటించడం విధితమే.. కాగా గత 20న రాష్ట్ర ప్రభుత్వం పలు జీవోలను జారీ చేసింది.. అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాల పదోన్నతికి వయోపరిమితిని 50 ఏండ్లకు పెంచుతూ జీవో ఎంఎస్ నెం.44ని జారీ చేసింది.. అలాగే వీరి సేవా కాలం యొక్క గరిష్ట పరిమితిని 62 ఏళ్లకు పెంచడంతో పాటు ఉద్యోగ విరమణ అనంతరం సేవ ముగింపు ప్రయోజనం కింద కార్యకర్తకు ఒక లక్ష, హెల్పర్‌కు రూ.40వేలు చొప్పున చెల్లించేందుకు జీవో నెం.47ను విడుదల చేసింది. అంతేకాకుండా పెండింగ్ బిల్లులు, అద్దెలు తదితర వాటి కోసం రూ.80 కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది.. గత వారంలో మరికొన్నిటికి క్యాబినెట్ సబ్ కమిటీ అంగీకరించింది.. అయినప్పటికీ జీతాలు పెంచే తీరాలని లేదా సబ్ కమిటీ చెప్పినట్లు జూలై నెల తరువాత నుండి పెంచుతామన్న జీతాన్ని ఇప్పుడే ప్రకటించి, ఆ మేరకు లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని యూనియన్ నాయకులు కోరగా కమిటీ సభ్యులు అంగీకరించలేదు.. ఫలితంగా కార్యకర్తలు తమ సమ్మెను కొనసాగిస్తున్నారు.. వారు చేస్తున్న సమ్మె ఇప్పటికే నెలన్నర రోజులు దాటగా, గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడంలో ఐసిడిఎస్ అధికారులు ఏర్పాటు చేసిన వారిలో కొందరు విఫలమవుతున్నారు.. సిడిపివోలు, సూపర్‌వైజర్లపై జిల్లా కలెక్టర్‌తో పాటు ఐసిడిఎస్ పిడీ, ఆర్జెడీల ఒత్తిడి అధికంగా ఉంది.. ఒక్కోసారి సూపర్‌వైజర్లు రాత్రి పూట కూడా విధులు నిర్వహించాల్సి వస్తోంది.. కావున ఇప్పటికే మెమోలను అందించి ఐదు రోజులు కావస్తుండగా అంగన్‌వాడీలు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి మరి.. ప్రభుత్వం పూర్తిగా దిగి వస్తుందో లేక 11 డిమాండ్లలో పదింటిని నెరవేర్చేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ అంగీకరించనందున, మరోవైపు చార్జీ మెమోలు అందుతున్నందున కార్యకర్తలు సమ్మెను విరమిస్తారో వేచి చూడాల్సిందే..

## ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

**ఆలూరు,జనవరి 19,ప్రభాతవార్త :** మాదిగ కుల హక్కులు,రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పత్తికొండ డివిజన్ నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మినారాయణ మాదిగ శుక్రవారం ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆరజ ప్రకాష్ మాదిగ ఆదేశాలతో ఆలూరులోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చిప్పగిరి లక్ష్మినారాయణ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన పత్తికొండ డివిజన్ స్థాయిలో మాదిగల హక్కుల కోసం రిజర్వేషన్ల పోరాటాన్ని సమర్థవంతంగా నడిపించడం కోసం నాయకత్వం అవసరమైందని అందువల్ల హాలహర్వి,హొళగుంద మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా ప్రస్తుతం పనిచేస్తున్న గుళ్యం ఎల్లప్ప మాదిగ,వెంకటేష్ మాదిగలను పత్తికొండ డివిజన్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులుగా ఎంపిక చేశామన్నారు. వీరితో పాటు డివిజన్ కార్యదర్శిగా గోవిందప్ప,ప్రధాన కార్యదర్శిగా హాలేబీడు రామలింగలను ఎంపిక చేశామన్నారు. కొత్తగా ఎంపికైన డివిజన్ కమిటీ సభ్యులు నేటి నుంచి తమ భాధ్యతలు స్వీకరించి జాతి కోసం పనిచేయాలని తెలిపారు. ప్రస్తుతం కొత్త కమిటీలు ఎంపిక చేసేవరకు హొళగుంద ఎమ్మార్పీఎస్ భాధ్యులుగా ఎల్లార్తి మహేష్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన

**పగిడ్యాల, జనవరి 19,ప్రభాతవార్త :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరరెడ్డి అధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి అంగన్వాడీలు ర్యాలీగా వచ్చి స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలువేసి సమస్యలను పరిష్కరింపచేయాలని ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్గించాలనీ అంబేద్కర్‌ను కోరారు. నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీలు నాయకురాలు రాములమ్మ, కుర్షిద్‌బీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరరెడ్డి మాట్లాడుతూ 39రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్నప్పటికీసిఎం జగన్మోహన్‌రెడ్డి స్పందించకపోవడం శోచనీయమన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందనీ ఆరోపించారు. అంగన్వాడీలకు కనీసవేతనం ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగులుగా గురించాలనీ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని సిఎం గుర్తించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, వరలక్ష్మి, సుజాత, అనురాథ, రాములమ్మ, భారతి ,ప్రభావతి, భాస్కరామని మల్లేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కోడికత్తి కేసులో దళిత శ్రీనును ఇంకెనాళ్లు జైలులో పెడతారు

: టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు వినతి పత్రం

: మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో నిరసన

**ఆత్మకూరు జనవరి19,ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైలకే పరిమితమవుతూ దళితుల జీవితాలు నేటికి మారడం లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది కంచర్ల గోవిందరెడ్డి, మాజీ పబ్లిక్ అసిస్టెంట్ లీగల్ సర్వీస్ న్యాయవాది గొడుగు రవికుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాష, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, తెలుగు యువత విభాగం నాయకులు ఆర్ సతీష్‌బాబు, మండల అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, రామూర్తి, రాజారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు నాగూర్‌ఖాన్‌లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు గత 5 సంవత్సరాల క్రితం కోడికత్తి కేసులో దళితుడైన శ్రీనుపై అక్రమ కేసులు పెట్టి దళిత కులాలకు సర్వనాశనం చేసిన ఘనత వైసిపి పార్టీకే దక్కిందని అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందంగా ఒకవైపు రాష్ట్రంలో దళితులపై దౌర్జన్యాలు, దాడులు, అక్రమ కేసులు బనాయిస్తూ ఎన్నికల సమయంలో అంబేద్కర్ ఆశయం కోసం పనిచేస్తున్నామని గొప్పలు చెప్పే వైసిపి ప్రభుత్వానికి కోడికత్తి కేసులో శ్రీనుపై ఎందుకు ఇంత వివక్షణ చూపుతున్నారని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం ఈ విషయంలో స్పందించక పోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కోడికత్తి శ్రీనుకు మద్దతు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత న్యాయవాదులు చింతలయ్య, పాతకోట బాస్కర్, మురహరి రవికుమార్, లాయర్ వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జునరెడ్డి, కేశవరెడ్డి, నాగరత్నం, మాజీ వార్డు కౌన్సిలర్ నబిరసూల్, కోయ హోటల్ మున్న, జనసేనపార్టీ నాయకులు శ్రీరాములు, మురహరి అరుణ్‌కుమార్, సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రా కదలి రా సభను విజయవంతం చేద్దాం

– టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఇన్‌చార్జ్ ప్రభాకర్ చౌదరి

**పత్తికొండ,జనవరి19,ప్రభాతవార్త:** పత్తికొండలో పట్టణంలో ఈనెల 25వ తేదిన టీడీపీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించే రా కదలి రా సభను విజయవంతం చేయాలని టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఇన్‌చార్జ్ ప్రభాకర్ చౌదరి కోరారు.శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కర్నూలు పార్లమెంట్ పరిధిలోని పత్తికొండ,కోడుమూరు,ఆలూరు,ఆదోని,మంత్రాలయం,ఎమ్మిగనూరు,కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాల్గొనే ఈ సభకు ఆయా నియోజకవర్గాల పరిధిలోని టీడీపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనేలా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లందరూ ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన సూచించారు.ప్రతి నియోజకవర్గం నుండి టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కె.ఇ.శ్యాంబాబు,మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి,మాజీ మంత్రి కె.ఇ.ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి,మీనాక్షినాయుడు,గుడిసె కృష్ణమ్మ,తిక్కారెడ్డి,టీజీ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## దగ్గుపాటి పురందేశ్వరి పర్యటనను విజయవంతం చేయండి

– బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి

**బనగానపల్లెరూరల్,జనవరి19,ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు బనగానపల్లె పట్టణంలోని స్థానిక బీజేపీ కార్యాలయం నందు బివి సుబ్బారెడ్డి శుక్రవారం విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదిన నంద్యాలలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన బీజేపీ జిల్లాలోని శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు,బూత్ అధ్యక్షులు,మండల కమిటీ సభ్యులు,అసెంబ్లీ కన్వీనర్లు జిల్లా నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.కావునా ప్రతిఒక్క బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ రాష్ట్ర ప్రజలకు బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ఆయన కోరడంతోపాటు ఆంధ్రప్రదేశ్‌ను అప్పులులేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు.ఆదివారం జరిగే బీజేపీ సమావేశానికి బనగానపల్లె అసెంబ్లీ నుండి పెద్దఎత్తున బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనబోతున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్,బీజేపీ మండల అధ్య క్షులు యాదగిరి,బీజేపీ మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జాహీద్,కోవెలకుంట్ల మండల బీజేపీ అధ్యక్షులు రవితేజారెడ్డి,బీజేపీ సీనియర్‌నాయకులు వెంకటరమణ,ఎస్సీ మోర్చా నాయకులు మేకల శ్రీరాములు,మండల ప్రధాన కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే.. ప్రభుత్వ ధ్యేయం

**కొత్తపల్లి,జనవరి19,ప్రభాతవార్త :** ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం అని పెద్దగుమ్మడాపురం గ్రామ సర్పంచి విజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష రెండవవిడత కార్యక్రమాన్ని ఎంపీడీఓ మేరి, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ జబీర్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యభద్రత కల్పించేందుకు రాష్ట్రా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యసురక్ష క్యాంపులునిర్వహిస్తున్నారన్నారు. గ్రామాలలోనే అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు.ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపు ద్వారా 406 మందికి ఆయా వ్యాధులకు వైద్యం చేయించుకున్నారన్నారు.అదే విధంగా 46 మందికి కంటి పరీక్షలు నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొల్లు శ్రీనివాసులు,డాక్టర్ విజయేంద్ర,హకీమ్ రషీద్, ప్రసన్నలక్ష్మి, వైద్యఆరోగ్య సిబ్బంది, పంచాయతి సెక్రటరి,సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**గోనెగండ్ల జనవరి 19 ప్రభాతవార్త**

రైతు భరోసా కేంద్రాల సేవలను ఆయా ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ,ఏడీఏ ఫార్మసీడ్స్ అధికారిణి శైలకుమారి కోరారు.శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పలు గ్రామాలలోని రైతుభరోసా కేంద్రాలను వారు తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు.ఎవురుల అమ్మకాలను మరియూ పీఎంఏఐడీ,డీమీటీ ఎరువుల స్టాక్ రిజిష్టర్‌లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పలు సూచలను చేశారు.రైతులు రైతు భరోసా కేంద్రంలోని ఎరువులను వాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో హేమలత,షరిమ్మల,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఉయ్యాలవాడ,జనవరి19,ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల్లోని ప్రజలు నేడు మూడవ శనివారం కావడంతో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో చిన్న చిన్న మరమ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గుర్రప్ప శుక్రవారం తెలిపారు.వ్యవసాయదారులకు త్రీ ఫేస్ కరెంట్ తెల్లవారుజామున 5 గంటల నుండి 7గంటల వరకు సరఫరా ఇవ్వబడునని తెలిపారు.తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు సప్లయ్ వస్తుందని ఇందుకు ప్రజలందరు సహకరించాలని ఏఈ గుర్రప్ప కోరారు.

## రూ. కోటీ ఖర్చుతో పురాతన భవనానికి సరికొత్త రూపు..

(మొదటి పేజీ తరువాయి ) : జాతీయ రహదారి, నంద్యాల నుంచి వైయస్ఆర్ జిల్లా జమ్ములమడుగుకు నేషనల్ హైవే, డోన్ నియోజకవర్గంలో జాతీయ రహదారి వంటి వేల కోట్ల ప్రాజెక్టుల పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు 1 టిఎంసి సామర్థ్యం పెంచడమే కాకుండా గతంలో ఎన్నడు లేనివిధంగా 3 టిఎంసిల నీటిని గాజులదిన్నెకు ఈప్రభుత్వం కేటాయింపులు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. కర్నూలు నగరానికి తాగునీటికి ఇబ్బందులు రాకుండా రూ.130 కోట్లతో మురికినీటిని శుద్దిచేసే ఎస్టీపిసిని ఏర్పాటు చేశామన్నారు. జగన్నాథ గట్టుపై జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు త్వరలో ముఖ్యమంత్రి జగన్ భూమి పూజ చేసేందుకు కసరత్తు జరుగుతుందన్నారు. చంద్రబాబు హయాంలో రోడ్లు భవనాలశాఖలో "భవనాలు" మాయం అయ్యాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు గెస్ట్‌హౌస్‌లలో వెయిటర్లు ఎందుకని ప్రశ్నించిన విజనరీ ఆయన అంటూ మంత్రి బుగ్గన సెటైర్లు వేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా భవననిర్మాణాల విషయంలో ఒకే రకమైన ప్రామాణికతను తీసుకువచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి,ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమెల్సీ ఇసాక్‌బాష, జలవనరుల సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మైనారీ సంక్షేమ సలహాదారు హాబిబుల్లా, జడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్య, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిపశువులకు మార్కెట్‌యార్డులో వైద్య సదుపాయం : రహ్మాత్

**నందికొట్కూరు, జనవరి 19, ప్రభాతవార్త :** స్థానిక మార్కెట్‌యార్డులో ప్రతి సోమవారం పాడిపశువులకు వైద్య సదుపాయం అందించేందుకు సంచార పశువైద్య వాహనం అందుబాటులో ఉంచుతున్నామని మార్కెట్‌యార్డు చైర్మన్ రహ్మాత్ శుక్రవారం తెలిపారు. కర్నూలు జిల్లాలోని వివిధ ప్రాంతాల రైతులు తమ పశువుల క్రయవిక్రయాల కోసం ప్రతి సోమవారం నందికొట్కూరు మార్కెట్‌యార్డులో నిర్వహించే పశువుల సంతకు వస్తున్నారని, పశువులను వాహనాల్లో ఇక్కడికి తీసుకురావడం, తీసుకెళ్లడం జరుగుతుందని, పశువులను వాహనాల్లో తరలించే సమయంలో అవి తీవ్ర గాయాలకు గురవుతున్నాయన్నారు. అలాంటి పశువులకు యార్డులోనే వైద్యులు చికిత్సలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఆర్థిక మంత్రి బుగ్గన ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

- వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి

**బేతంచెర్ల,జనవరి19,ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించనున్న వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో ప్రజలు,వైసీపీ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి శుక్రవారం కోరారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20న డోన్‌లో ఐటీఐ హాస్టల్,25న షాదిఖానా,21న ప్యాపిలిలో గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రం,పాలిటెక్నిక్ పశువైద్యకళాశాల,28న డోన్‌లో వందపడకల వైద్యశాల,బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నరన్నారు.ఆయా కార్యక్రమాల్లో ప్రజలు,వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆదోనిలీగల్, జనవరి19, ప్రభాతవార్త;** పట్టణంలో 220కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టనుండడంతో శనివారం స్థానిక ఇండోర్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏడీఈ పురుషోత్తం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, కార్యాలయాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

## ఉచిత రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**మాలపల్లి(మంత్రాలయం),జనవరి 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో జియోలైఫ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్,వైభవ్ ట్రేడర్స్ మాలపల్లి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈశిబిరంలో గ్రామానికి చెందిన యువకులు ఉత్సాహంగా రక్తాన్ని దానంచేశారు.సుమారు 50మంది యువకులు ఉచితంగా రక్తాన్ని దానంచేశారు.ఈ రక్తం అత్యవసరమైన వారికి,ప్రాణాపాయంలో ఉన్నవారికి అందించి వారి ప్రాణాలను కాపాడడంలో తమవంతు పాత్ర పోషిస్తుట్లు యువకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎ ం.శరత్‌చంద్ర,మాజీ సర్పంచ్‌చావడి వెంకటేష్,గువ్వల భీమన్న,కెపి.వీరేష్,ఆర్.తిమ్మేష్,కె.మల్లయ్య,ఉరుకుందయ్యశెట్టి,కురువ ఈరన్న ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌గారు జగన్‌కు మీరైనా చెప్పండి

**ఆస్పరి,జనవరి 19,ప్రభాతవార్త :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌గారు జగన్‌కు మీరైనా చెప్పండని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జ్యోతి,శ్రీదేవి,విశ్వకుమారిలు అన్నారు. శుక్రవారం ఆస్పరిలో అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా 39వ రోజు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీగా వెళ్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ చెవిలో సమస్యను వివరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు,రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామిలు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెవిలో విన్నవించినట్లు తెలిపారు. సిఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతున్నాము తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. నిత్యం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకునిపోయేది అంగన్‌వాడీలేనని అయితే ప్రభుత్వం వీరితో వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి,పత్తికొండ సిఐటియు సీనియర్ నాయకులు దస్తగిరి,మధురెడ్డి,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు పద్మ,రసూల్ బేగం,లత,రాణి,నాగమణి,చిట్టెమ్మ,చాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి పై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**పత్తికొండ,జనవరి19,ప్రభాతవార్త:** చిన్నారి పై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని టీడీపీ మహిళా సంఘం నాయకురాళ్లు ఈరమ్మ,సుకన్య,నలగదొడ్డి మాజీ సర్పంచ్ లోకనాథ్,టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్‌లు డిమాండ్ చేశారు.శుక్రవారం వారు మహిళలతో కలిసి స్థానిక నాలుగుస్తంభాల మండపం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవనకొండ మండలం పి కోటకొండ గ్రామంలోగ్రామ సచివాలయం వద్ద ఆడుకుంటున్న చిన్నారిని ఇంటికి పిలుచుకోపోయి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడని వారు ఆరోపించారు.ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని వారన్నారు.ప్రభుత్వం మహిళల కోసం తీసుకువచ్చి దిశ చట్టం ఏమైందంటూ వారు ప్రశ్నించారు.ప్రభుత్వం పేరుకు మాత్రమే దిశ చట్టాన్ని తీసుకువచ్చిందని దీని వల్ల మహిళలకు ఎటువంటి ఉపయోగంలేకుండా పోయిందని వారన్నారు.రాష్ట్రంలో మహిళా హోంమంత్రిగా ఉన్నప్పటికి మహిళల పై అఘాయిత్యాలు తగ్గడంలేదని వారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాల పై దృష్టిసారించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మద్దికెరలో నేడు విద్యుత్ అంతరాయం

**మద్దికెర,జనవరి 19,ప్రభాతవార్త :** 220కెవి ఎస్ఎస్,కార్బైడ్స్ పనుల నిమిత్తం మండలంలో నేడు శనివారం ఉదయం 6గం నుండి సా..6గల వరకు షెడ్యూల్ నిర్వహణ పని ఉండడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## 100రోజుల్లో 70రోజులకు రాని ఉపాధి బిల్లులు

**మద్దికెర,జనవరి 19,ప్రభాతవార్త :** ఉపాధి బిల్లులు 100రోజుల్లో 70రోజులకు రాలేదని బిఎన్ పేట ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు లేనిపోని మాటలు చెప్పి ఉపాధి పని చేయించుకున్న అధికారులు బిల్లులు చేయకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఊరు వదిలి వేరే ఊర్లకు ఉపాధికి వెళ్దాం అనుకుంటే వద్దు..వద్దు..మన ఊరులోనే మీకు ఉపాధి కల్పించి సకాలంలోనే బిల్లులు చెల్లిస్తామని ఉపాధి హామీ సిబ్బంది ఆ గ్రామ ప్రజలతో వందరోజులు పని చేయించుకుని దాదాపు 70రోజులు బిల్లులు మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు. బిల్లులు రాకపోయినా అధికారులకు మాత్రం మామూలు మత్తు అందించాల్సిందేనన్నారు. పాలకులు మారారు ప్రభుత్వాలు మారాయి మా బతుకులు మారుతాయనుకుంటే మొదటికే మోసం చేసే వైనం ఏర్పడిందన్నారు. మరో 50రోజులు ఉపాధి దినాలు పెంచుతామంటున్నారని ఇప్పటివరకు చేసిన పనికి వేతనం లేదు మరో 50రోజులు పనిచేసేది ఎలా అన్నారు. త్వరలో గ్రామం వదిలి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేందుకు అనేకమంది సిద్ధమైన్నారన్నారు.

## తల్లి,చెల్లినే భాదపెట్టిన సిఎం జగన్ మహిళలను ఎలా గౌరవిస్తారు..!

:- సిఐటియు మండల కార్యదర్శి షాకీర్

**ఆలూరు,జనవరి 19,ప్రభాతవార్త :** తల్లి,చెల్లినే భాదపెట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని మహిళలను ఎలా గౌరవిస్తాడని సిఐటియు మండల కార్యదర్శి షాకీర్,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జయశ్రీ,బాలరంగమ్మలు ఎద్దేవ చేశారు. సిఐటియు ఆద్వర్యంలో 39వ రోజు సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు,పెన్షన్ 50శాతం ఇవ్వాలని,మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలలో మార్పు,వర్కర్లు,హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని అడుగుతున్నా మాగోడు పట్టించుకోకుండ చర్చల పేరుతో చెప్పిందే చెప్పి కాలయాపన చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీలను చులకనగా చూస్తున్న ప్రభుత్వానికి సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణ,డివైఎఫ్ఐ నాయకులు మైనా,అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు భారతి,లక్ష్మీ, సరస్వతీ,సుజాత,ప్రభావతి,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సత్వరమే పంట నష్ట పరిహారం ఇవ్వాలి

**దేవనకొండ,జనవరి 19,ప్రభాతవార్త :** ఈ ఖరీఫ్ సీజన్ రైతులను నిండా ముంచిందని పంట నష్ట పరిహారం పంపిణీ జాప్యం చేయకుండా సత్వరమే పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని ఏపి రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో రైతులను సమీకరించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతాంగ సమస్యలపై తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమానుద్దేశించి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,రైతు సంఘం మండల నాయకులు రామాంజనేయులు ,వీరస్వామి,హుసేని, వెంకటేష్,రవి, రామాంజి,భాష, బాలు,మహబూబ్ భాషా,రైతులు కృష్ణ,హరిచంద్ర,రాముడు,రంగన్న,బజారి, లక్ష్మన్న,తదితరులున్నారు.

## డైరీ ఆవిష్కరణను విజయవంతం చేయండి

**ఆలూరు,జనవరి 19,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్,ఏఐటియుసి 'రెడ్ పవర్' డైరీ ఆవిష్కరణను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు,జిల్లా నాయకులు కాకా భూపేష్,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ,డివిజన్ ఉపాధ్యక్షులు బసవన్నగౌడ్‌లు పిలుపునిచ్చారు. ఈ నెల 21న కడప నగరంలోని జిల్లా పరిషత్ హాలులో జరుగనున్న కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను శుక్రవారం ఆలూరు సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయ ఆవరణలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆదోని డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ యాదవ్ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో కార్మికులు చేసే పోరాటాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం తాలుక అధ్యక్షులు హోతూరప్ప,ఏఐటియుసి నాయకులు శంషుభాష,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అబ్దుల్‌గని,బషీర్ అహ్మద్,రాము,బూర్ల గోపాల్,నాగరాజు,చరణ్,మంజు,దేవదాసు పాల్గొన్నారు.

## సిపిఐ ఆత్మకూరు పట్టణ నూతన కమిటి ఎన్నిక



**ఆత్మకూరు జనవరి19,ప్రభాతవార్త:** రాబోయో ఎన్నికల్లో వైసిపి చేస్తున్న ఆరాచాకాలకు అడ్డుగా ఈ ప్రభుత్వాని తరమికొట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు ఈ ప్రభుత్వానికి సమాది కడతారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్‌బాబు, డికేఎంయు జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నూతన పట్టణ, మండల కమిటిల సమావేశంలో పట్టణ కార్యదర్శిగా అహ్మద హుసేన్, మండల కార్యదర్శిగా ప్రతాప్‌లను ఎంపిక చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజల అభివృద్ధిని మరచి కబ్జాల ప్రభుత్వంగా మారిపోయిందని తెలిపారు. రాబోయో ఎన్నికలో ప్రజా సంఘాల ఆద్వర్యంలో వైసిపి పార్టీకి సరైన గుణపాఠం చెప్పేందుకు కార్మికులందరు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ నూతన కమిటిలో సభ్యులుగా స్వాతి, చాంద్‌బాష, లల్లు, అన్నలదాసు బీసన్న, మూర్తి, ముర్తుజాబి, నాగమణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, పాములపాడు మండలాల నాయకులు వెంకటశివుడు, ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.

## పురాతన దేవాలయాల పరిశుభ్రతే బిజెపి లక్ష్యం..

**ఆస్పరి,జనవరి 19,ప్రభాతవార్త**

మండంలోని ఆయా గ్రామాల్లో ఉన్న పురాతన దేవాలయాల పరిశుభ్రతే బిజెపి లక్ష్యమని ఓబిసి మోర్చ జిల్లా ప్రోగ్రాం కోకన్వినర్ గోవిందురాజులు స్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హాలిగేర గ్రామ కొండల్లో వెలసిన కూర్మనారాయణ ఆలయంలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 500సం॥ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అయోధ్యలో ఆగస్టు 5-2020న ప్రధాని మోడీ చేతుల మీదుగా రామమందిరంకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అయోధ్యలో శ్రీ రామమందిరం మహా పుణ్యక్షేత్రం ప్రారంభోత్సవం సందర్బంగా ఈ నెల 14 నుంచి 22వరకు దేశంలో ఉన్న అన్ని దేవాలయాలు,పుణ్యక్షేత్రాలు పరిశుభ్రతగా ఉండేందుకు ఈ కార్యక్రమం ప్రధాని చేపట్టారన్నారు. దేశంలో దేవాలయ ఆవరణలో శుభ్రంగా ఉండడమే ఆయన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నారాయణ,బిజెపి సీనియర్ నాయకులు పులికరుణాకర్,రామదాసు,బాలాజీ స్వామి తదితరులున్నారు.

## క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజం

**చాగలమర్రి,జనవరి19,ప్రభాతవార్త:**

క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎంపిపి వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు తెలిపారు.శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ముగిశాయి.క్రీడా పోటీల ముగింపు సందర్భంగా క్రికెట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన చాగలమర్రి రెండవ సచివాలయం జట్టుకు రూ.5వేలు దాతలు వైసీపీ మండల యువజన సంఘం అధ్యక్షులు పెయింటర్ షరీఫ్,వైసీపీ మండల యువజన సంఘం ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా,ద్వితీయ స్థానంలో నిలిచిన చాగలమర్రి నాల్గవ సచివాలయం జట్టుకు రూ.3వేలు కాంట్రాక్టర్ ఉసేన్‌వలి,వాలీబాల్ విజేత విన్నర్స్‌కు ముత్యాలపాడు జట్టుకు రూ.3వేలును,రన్నర్స్‌గా నిలిచిన చాగలమర్రి రెండవ సచివాలయం జట్టుకు రూ.2వేలను ఎంపిపి వీరభద్రుడు,కబడ్డీలో విజేతలైన శెట్టివీడు జట్టుకు రూ.3వేలు,రన్నర్స్‌గా నిలిచిన పెద్దబోధనం జట్టుకు రూ.2వేలు వైసీపీ నాయకులు బొంతల రంగయ్య,ఖోఖో పురుషుల విభాగంలో విజేతగా నిలిచిన శెట్టివీడు జట్టుకు రూ.3వేలు,ద్వితీయ స్థానంలో నిలిచిన చాగలమర్రి ఐదవ సచివాలయం జట్టుకు రూ.2వేలును మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,మహిళా విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన చిన్నవంగలి జట్టుకు రూ.2వే లు,ద్వితీయస్థానంలో నిలిచిన పెద్దబోధనం జట్టుకు రూ.1500లు,బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో విజేతగా నిలిచిన చాగలమర్రి రెండవ సచివాలయానికి రూ.3వేలు,రన్నర్స్‌గా నిలిచిన చాగలమర్రి మూడవ సచివాలయం జట్టుకు రూ.1500లు,మహిళా విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన చాగలమర్రి ఐదవ సచివాలయం జట్టుకు రూ.2వేలు,ద్వితీయ స్థానంలో నిలిచిన మద్దురు సచివాలయం జట్టుకు రూ.1000లు చక్రంబీడీ ప్రొప్రైటర్,ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి మహమ్మద్ షబ్బీర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమణయ్య,జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్,మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్,విద్యాకమిటీ చైర్మన్ అబ్దుల్లా,పీడీలు దాదాపీర్, ఆశాజ్యోతి, సుమన్,శ్రీనాథ్‌రెడ్డి, శ్రీనివాసులు,అలివేలు,వెంకటేష్,కిరణ్,భారతి,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థర్ టార్గెట్..

## రాజకీయ గండి ఎవరికి ..
## స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి ?



**నందికొట్కూరుటౌన్, జనవరి 19, ప్రభాతవార్త :** నందికొట్కూరు నియోజకవర్గ వైకాపా అసెంబ్లీ అభ్యర్థి ప్రకటనతో రాజకీయ తేనెతెట్టు కదిలింది. కొందరు ఊహించినట్లే అనుకున్నదంతా అయ్యింది. వైకాపా అధిష్ఠానం ముందుగా తన బాణం వదలగా, దానికి ధీటుగా ఎలాంటి బాణం వదలడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా వుందో.. ప్రస్తుతానికి సస్పెన్స్.. అయితే ఎంఎల్ఏ తోగూరు ఆర్థర్ ఎవరిని టార్గెట్ చేయబోతున్నాడు.. అధికార పార్టీలోనే కొనసాగుతాడా, ఇతర పార్టీలో చేరుతారా లేక స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగుతాడా ? గిన్నిస్‌బుక్‌లో స్థానం, చెక్కు చెదరని మనో నిబ్బరంతో కరోనా సమయంలో వైద్య సహాయం, వైకాపా అధిష్ఠానం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడప గడపలో మొదటి స్థానం, మరి ఇవేవి కూడా మరోసారి వైకాపా పార్టీ తరుపున బరిలోకి దిగేందుకు ఆర్థర్‌కు కలిసి రాలేదా ! ఎంఎల్ఏ తోగూరు ఆర్థర్ నేడో, రేపో తన రాజకీయ భవిష్యత్‌పై తీసుకునే నిర్ణయం ఎవరికి గండి పడనుందో..

నందికొట్కూరు ఎంఎల్‌ఏగా తోగూరు ఆర్థర్ కొనసాగుతున్నాడు. అయితే ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు సమీపస్తున్నందున వైకాపా అధిష్ఠానం తోగూరు ఆర్థర్‌ను కాదని నియోజకవర్గ వైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్ ధారాను ప్రకటించింది. ఏపి క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మద్దతుతో 2019 అసెంబ్లీ ఎన్నికల్లో నందికొట్కూరు నియోజకవర్గ ఎంఎల్‌ఏగా వైకాపా పార్టీ తరుపున ఎన్నికల బరిలోకి దిగి భారీ మెజారిటీతో ఆర్థర్ విజయం సాధించాడు. అయితే అప్పటి నుంచే సిద్దార్థరెడ్డికి, ఎంఎల్ఏ ఆర్థర్‌కు మధ్య బోదాభిప్రాయాలు మొదలై నేటి వరకు కొనసాగాయి. చివరికి సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఎంఎల్ఏ ఆర్థర్ వర్గం, సిద్దార్థరెడ్డి వర్గం అంటూ పోటాపోటీ పడ్డారు. అప్పుడప్పుడు వైకాపా అధిష్ఠానం వీరి మధ్య దూరం తగ్గించి సఖ్యత పెంచేందుకు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. కానీ ఎంఎల్ఏ ఆర్థర్ ప్రభుత్వ కార్యక్రమాల్లో, వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడప గడప కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి అధిష్ఠానం మెప్పు పొందాడు. ఇవన్ని దృష్టిలో పెట్టుకుని మీ ఇద్దరు కలిసి పని చేసుకోండని వైకాపా పెద్దలు చెప్పినా వారి మధ్య సఖ్యత కుదరలేదు. అప్పటినుంచే ఆర్థర్‌కు రాబోయే రోజుల్లో సీటు రాదనే ప్రచారం కూడా జోరందుకుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని వైకాపా అధిష్ఠానం ఎంఎల్ఏ తోగూరు ఆర్థర్‌ను పిలిపించి నీవు, సిద్దార్థరెడ్డి కలిసి నడవాలని మరోసారి చెప్పినా, నాకు స్వతంత్ర్యం కావాలి, స్వేచ్ఛ లేకుండా నేను పని చేయలేను, ముఖ్యంగా నన్ను నమ్ముకున్న నా వర్గం నాయకులకు న్యాయం చేయలేనని తేల్చి చెప్పాడు. ఇటీవల ఎన్నికల అభ్యర్థి ఎంపిక చర్చల్లో కూడా వైకాపా అధిష్ఠానం ఎంఎల్ఏ ఆర్థర్‌కు సమాచారం ఇచ్చినా, అక్కడికి వెళ్తే మళ్లీ గతంలోలాగే సలహాలిసాలిస్తారని, ముఖ్యంగా మరో వ్యక్తికి ఇక్కడి సీటు కేటాయిస్తున్నట్లు ముందస్తు సమాచారం నమ్మకంగా ఉండడంతో అలాంటప్పుడు ఎందుకు వెళ్లాలని సన్నిహితులతో ఆర్థర్ అన్నట్లు తెలిసింది. అయితే గురువారం రాత్రి వైకాపా అధిష్ఠానం నందికొట్కూరు నియోజకవర్గం తమ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్ ధారాను ప్రకటించింది. దీంతో నియోజకవర్గ వైకాపాలో రాజకీయ ప్రక ంపనలు మొదలయ్యాయి. అటు తెలుగుదేశం పార్టీలో రాజకీయ కదలికలు చోటు చేసుకున్నాయి. వైకాపా నిర్ణయంతో నందికొట్కూరు నియోజకవర్గంలో వేగంగా ఊహించని రాజకీయ నిర్ణయాలకు శ్రీకారం చుట్టినట్లైంది. ఎందుకంటే ఎంఎల్ఏ ఆర్థర్ వారం రోజుల క్రితం తనకు వైకాపా పార్టీ తరుపున సీటు రాదనే ఉద్ధేశ్యంతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలంటూ మద్దతుదారులు ఆర్థర్‌పై ఒత్తిడి తెచ్చారు. అయితే అభ్యర్థి విషయంలో పార్టీ ప్రకటన వచ్చేంత వరకు వేచి చూద్దాం అని ఎంఎల్ఏ ఆర్థర్ వారికి నచ్చజెప్పారు. కాగా గురువారం వైకాపా అభ్యర్థిగా మరో వ్యక్తిని అధిష్ఠానం ప్రకటించడంతో ఆర్థర్ టార్గెట్ ఎటు ? పార్టీలోనే కొనసాగుతాడా, మరో పార్టీలో చేరుతాడా లేదా స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగుతాడా నేడో రేపో ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైంది. నియోజకవర్గంలో కారణాలు ఏమైనా దాదాపు ఐదు సంవత్సరాలుగా ఎంఎల్ఏ వర్గం అంటూ ముద్ర పడిన వారు రాజకీయాలు చేశారు. వారంతా మా భవిష్యత్ ఏమిటంటూ ఎంఎల్ఏ ఆర్థర్‌పై ఒత్తిడి తెస్తున్నారు. మరోవైపు ఎంఎల్ఏ ఆర్థర్ ఎటువంటి నిర్ణయం తీసుకున్నా మద్దతుగా ఉంటామని భరోసా ఇస్తున్నారు. ఎంఎల్ఏ ఆర్థర్ ఇప్పటికే తెలుగుదేశం పార్టీ పెద్దలతో టచ్‌లో ఉన్నాడనే ప్రచారం కూడా ముమ్మరంగా సాగుతుంది. అయితే మరోవైపు ఎంఎల్ఏ ఆర్థర్ వర్గాన్ని తమవైపు తిప్పుకునే విధంగా సిద్దార్థరెడ్డి వర్గం ప్రయత్నించే అవకాశం వుందా ? ఇదిలా ఉండగా వైకాపా అధిష్ఠానం నిర్ణయంతో ఎంఎల్ఏ ఆర్థర్ వర్గాన్ని తమవైపు లాక్కునేందుకు తెలుగుదేశం పార్టీ చాపకింద నీరులా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. కాగా ఎంఎల్ఏ నేడో, రేపో తమ మద్దతుదారులతో నిర్వహించే సమావేశంలో తీసుకోబోయే నిర్ణయం ఏ రాజకీయ పార్టీకి గండి కొట్టనుందో, గత కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతున్న ఎంఎల్ఏ ఆర్థర్ టిడిపిలో చేరిక నిజం కానుందా, అలా కాకుండా దివంగత నేత వైఎస్.రాజశేఖరరెడ్డి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పుకునే ఆర్థర్ ఏపి ఏఐసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను కలుస్తారా అనే విషయం ఖండించలేని విధంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలు ఉన్నాయి. ఇవన్నీ కాదని ఎంఎల్ఏ ఆర్థర్‌ను స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దించి, వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటి అభ్యర్థి ఎంపికలో వైకాపా అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం ఎంత తప్పిదమో నిరూపిస్తామనే ఆలోచనలో కొందరు ఎంఎల్ఏ ఆర్థర్ వర్గీయులు ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఎందుకంటే గుర్తించలేని పార్టీలో వుండలేము, ఆస్తులు పోగొట్టుకుని ఎంతో కష్టపడి పని చేసినా గుర్తింపు లేని చోట ఎవరిని వేడుకోలేము, కావున స్వతంత్ర అభ్యర్థిగా ఆర్థర్‌ను రంగంలోకి దించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని మద్దతుదారులు అంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు చెక్ పడాలంటే ఎంఎల్ఏ ఆర్థర్ మౌనం వీడాలి.

## బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**కర్నూలు న్యూసిటి, జనవరి 19, ప్రభాతవార్త:** బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు 90 అసెంబ్లీ స్థానాలు, 13 ఎంపీ స్థానాలు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, బీసీ సంక్షేమ సంఘ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలులో అంబేద్కర్ భవన్ నుండి భీసీ భవనం వరకు బైక్ ర్యాలీ రథయాత్ర నిర వ్వహించడం జరిగిందన్నారు. ఈకార్య క్రమానికి ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళ్‌రావు, మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ, కర్నూలు జిల్లా అధ్యక్షులు మురళీమనోహార్, ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి,లక్ష్మణరావు, విజయగౌరి యాదవ్, విద్యార్థి సంఘ నాయకులు రాంమోహన్, నాగరాజు, రాంమోహన్‌యాదవ్, కోదండ రామయ్య యాదవ్, వెంకటరంగయ్య యాదవ్, రమేష్, శ్రీనివాసులు, వెంకటపల్లి ప్రకాష్, కృష్ణమూర్తి, వెంకట్, రాముడు, సోమేశ్వరయ్య, వెంకటస్వామి, రంగప్ప, మనోహార్, రంగారెడ్డి, అనుదీప్, కులాయప్ప బీసి సంక్షేమ సంఘ నాయకులు, అన్ని కుల సంఘాలు, బిసిలు పెద్ద ఎత్తున హాజరయి బిర్లా గేట్ సమీపంలో బీసీ భవన అవరణలోని మహత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారంలో తగిన ప్రాధాన్యత ఇవ్వకపోతే ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధిచెబుతామని పేర్కొన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం మనకు రావాల్సిన వాటాను వచ్చేంతవరకు ఐక్యతతో పోరాడుదామన్నారు. రాజకీయ పార్టీలకు మన బీసీల బలమేంటో బీసీల జనాభా ఎంతో చూపించాల్సిన అవసరం ఉందన్నారు. జనాభాలో సగం శాతం బీసీలకు ఈరాజకీయ పార్టీలు ఏమాత్రం గుర్తించడం లేద ని జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు ఎందు రాజకీయ పదవులు కల్పించడం లేద ని ప్రశ్నించారు. బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి ఒకరూపాయి కూడ నిధులు మంజూరు చేయకుండా కార్పొరేషన్ లోన్ వేరేపరిచారు. బీసీ భవనాలను మొండిగోడలకే పరిమితం చేశారన్నారు. బీసీలమంతా ఏకమవుదాం మన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు.

## గడ్డివాము దగ్ధం - రూ.80వేలు ఆస్తి నష్టం



**చాగలమర్రి, జనవరి19, ప్రభాతవార్త:** మండలంలోని గొడిగనూరు గ్రామంలో ప్రమాదవశాత్తూ నిప్పంటుకుని రెండు గడ్డివాములు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని తలారి చిన్న సుబ్బయ్య, పురుషోత్తంలకు చెందిన గడ్డివాములు ప్రమాదవశాత్తూ నిప్పంటుకుని దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న ఆళ్లగడ్డ అగ్నిమాపకశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేయడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.80వేలు ఆస్తినష్టం సంభవించిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## వేమన ప్రజాకవి, సంఘ సంస్కకర్త



**నంద్యాల క్రైం, జనవరి 19, ప్రభాతవార్త:** వేమన ప్రజాకవి సంఘ సంస్కకర్త విశ్వదాబిరామా వినరవేమ అనే మకుటంతో వేమన రాసిన పద్యాలు తెలుగువారికి సుపరచితులని తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో యోగి వేమన జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వేమన ఆంధ్రప్రదేశ్‌లో కడప జిల్లా గండికోటలో జన్మించారు. 1367-1478 మధ్యకాలంలో జీవించారని యోగి వేమన తెలుగుబాషలో భారతీయ తత్వవేత్త అని కొనియాడారు. పౌరులకు కూడ అర్ధమయ్యే బాషలో పద్యాలు చెప్పి ప్రజలను మెప్పించిన కవి అన్నారు. వేమన లోకనీతులు, సామాజిక చైతన్యం సృష్టించని అంశాలు లేవని తెలిపారు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్నకోణంలో దర్శించి వైయిష్టాన్ని వేమన తన పదా ్యలతో ప్రదర్శించారన్నారు. సామాజిక అస్తవ్యవస్తతపై వేమన కలం ఝళిపించాని ఎంతో లోతైన భావాన్ని కూడ సరళమైన బాషలో చక్కటి ఉదాహరణలతో హృదయాన్ని హత్తుకునేలా వివరించారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్‌లు



**మంత్రాలయం, జనవరి 19, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత అంబులెన్ ్సలను ఏర్పాటుచేశారు. ఈ వాహనాలకు తిక్కారెడ్డి ప్రత్యేక పూజలు చేసి అందుబాటులోకి తెచ్చారు. మూడు అంబులెన్ ్సలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ నిరుపేద ప్రజల వైద్యం నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్ళేందుకు ఈఅంబులెన్ ్సలు ఏర్పాటు చేశామన్నారు. మంత్రాలయం, ఎమ్మిగనూరు రెండు నియోజకవర్గాల ప్రజలకు ఈ అంబులెన్ ్సలు అందుబాటులో ఉంటాయన్నారు. కాబట్టి ప్రజలు ఈ అంబులెన్ ్సల సేవలు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో శ్రీరాముని విగ్రహం ప్రతిష్టాపానికి ఏర్పాట్లు

:-అధికారులతో చర్చించిన శ్రీమఠం పీఠాధిపతి:-22వ తారీఖున విగ్రహ ప్రతిష్ఠాపన



**మంత్రాలయం, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో శ్రీరాముని విగ్రహం ప్రతిష్టాపనకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీమఠం, ప్రభుత్వ అధి కారులు, దుకాణా యజమానులు, గ్రామ ప్రజలతో గురురాజాంగణ భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ ఈనెల 22వ తారీఖున ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య నగరంలో భారీఎత్తున శ్రీరాముని విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆవిష్కరిస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా మంత్రాలయం పట్టణంలో కూడా 36 అడుగుల అభయ రాముని విగ్రహం ప్రతిష్టిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేరోజున శ్రీ రాముని విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా మంత్రాలయంలో శోభాయాత్ర చేస్తునట్లు స్పష్టం చేశారు. ఈ శ్రీరాముని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరాముని అనుగ్రహం పొందాలని భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాస్‌రావు, వెంకటేష్‌జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత



**ఆదోనిలీగల్, జనవరి19, ప్రభాతవార్త;** గుంతకల్ రైల్వే ఎస్ఆర్పీ ఆదేశాల మేరకు వచ్చి పోయే రైళ్లల్లో ఎలాంటి అక్రమ మద్యం, నగదు, గంజాయి రవాణాను అరికట్టడంలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున ఆదోని రైల్వే ఎస్ఐ కె.గోపాల్ తమ సిబ్బందితో రైళ్లను తనిఖీలు చేశారు. రైలు నంబర్ 22159 నుంచి ఆదోనికి చెందిన బోయ ఉదయ్‌కుమార్, ముగ్గురు 16 బాక్సుల కర్ణాటక మద్యంను ఆరు లగేజీ బ్యాగుల్లో వేసుకొని ప్లాట్ ఫాం నంబర్-1 లో దిగి వెళ్తుండగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ గోపాల్ తెలిపారు. వారి వద్ద నుంచి 1536 కర్ణాటక మద్యం ఒరిజినల్ చాయిస్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోగా, వాటి విలువ రూ.62 వేలు ఉంటుందన్నారు. సదరు ముద్దాయిలపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు చెప్పారు. ఈ దాడుల్లో హెచ్‌సీ సాయి, పోలీసు కానిస్టేబుళ్లు గాదిలింగ, హుసేని, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకిసేవ



**బనగానపల్లెరూరల్, జనవరి19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా వైభవంగా పల్లకిసేవను నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజల అనంతరం పల్లకి నందు కూర్చుండజేసి కుంకుమార్చనలు, సహస్ర దీపాలంకరణ సేవలు నిర్వహించారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవను ఆలయ కార్యనిర్వహణాధికారి వివిఎల్ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో పల్లకిసేవను నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



**ఉయ్యాలవాడ, జనవరి19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలో రూ.5కోట్ల నిర్మించిన వంతెన మరియు ఉయ్యాలవాడ మండల కేంద్రంలో రూ.1.85కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏపీ జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాక ర్‌రెడ్డి, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు శుక్రవారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ పాంపల్లె గ్రామంలో ఉన్న కుందూ వాగుకు వర్షాకాలంలో బ్రిడ్జి పై ప్రవహించే నీరు వల్ల ఇవతలి వైపు నుంచి అవతలి వైపుకు వెళ్లాలంటే చాలా కష్టంగా ఉండేదన్నారు. ఒక వేళ ఎవరైనా ధైర్యం చేసి వెళితే కుందూవాగులో పడి ప్రాణాలు పోగొట్టుకునేవారన్నారు. గ్రామంలో రోడ్లులేక సరిగాలేక ఆసుపత్రులకు వెళ్లాలంటే గుంతల రోడ్డులో ఎంతో కష్టంగా ఉండేదన్నారు. కాని ఈ రోజు పాంపల్లెలో ఎటు చూసినా బ్రిడ్జి, రోడ్లు నిర్మించడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అలాగే ఉయ్యాలవాడ మండలంలో సరైన ఆసుపత్రిలేక ప్రజలు అత్యవసర సమయాల్లో ఎక్కడికి వెళ్లాలో తెలియక గర్భవతులు, వృద్దులు ఎన్నో బాధలుపడేవారన్నారు. కాని ఉయ్యాలవాడ మండలం ఈ రోజు ఇంత అభివృద్ధి చెందిందంటే అది ఒక మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లనే సాధ్యమైందని వారన్నారు. జగనన్న చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే టీడీపీ దుష్ప్రచారం చేస్తుందన్నారు. కాని వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మళ్లీ రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ఎవరు ఎలాంటి అసత్యాలను నమ్మవద్దని మన రాష్ట్రం బాగుండాలి, అభివృద్ధి చెందాలంటే అందరం మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, ఎంపిటిసి భాగ్యమ్మ, జెడ్పీటీసీ పుణ్యవతమ్మ, కపురవు శ్రీనివాసరెడ్డి, షావోలి పెద్దదస్తగిరి, చిన్న వెంకసుబ్బారెడ్డి, డాక్టర్ మేఘనా, ఉయ్యాలవాడ సర్పంచ్ ఓబులేసు, పల్లె మహేశ్వరరెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు తప్పా రైతన్నల ఆక్రందన ఈ ప్రభుత్వానికి పట్టదా..!

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి
- చిన్నరాజుపాలెం, యాగంటిపల్లె గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**బనగానపల్లెరూరల్, జనవరి19, ప్రభాతవార్త:** అక్రమ కేసులను బనాయించడం, కక్షసాధింపు చర్యలు తప్పా కరువు కోరల్లో చిక్కుకున్న రైతన్నల ఆక్రందనలు, అన్నం పెట్టే రైతన్నల ఆవేదన ఈ వైకాపా ప్రభుత్వానికి పట్టదంటూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి వైకాపా ప్రభుత్వం పై మండిపడ్డారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నరాజుపాలెం, యాగంటిపల్లె గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ ఆయా గ్రామాలకు చేరుకోగానే స్థానిక తేదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు గజమాలలతో పూల వర్షం కురిపిస్తు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని రైతన్నలకు సాగునీరు సరైన సమయంలో ఇవ్వడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. రైతులు సాగునీరు కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ వైకాపా నాయకులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన మండిపడ్డారు. దద్దణాల ప్రాజెక్టును నిరుపయోగంగా చేసిన ఘనత ఈ వైకాపా నాయకులకు దక్కుతుందని ఆయన అన్నారు. జలయజ్ఞం పేరుతో రైతులను దారుణంగా అధికార వైకాపా ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. ఈ వైకాపా నాయకులకు రైతుల యోగక్షేమాలు పట్టవని కేవలం తమ సొంత స్వార్థ రాజకీయాలు, కుట్ర పూరిత రాజకీయాల కోసం పరితపిస్తూ రైతులను బలి పశువులను చేశారని మాజీ ఎమ్మెల్యే బీసీ ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రతి రైతుకు అన్నదాత పథకం కింద ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందించాలని నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ఎక్కడా చూసినా అభివృద్ధి శూన్యమని, కేవలం అవినీతి, అక్రమాలు, బెదిరిం పులతో ప్రజలు తీవ్రంగా విసిగెత్తిపోయారని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఖచ్చితంగా జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించి తెలుగుదేశాని ్న గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. తేదేపా ప్రజలకు స్వేచ్ఛ జీవితాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరు కలిసికట్టుగా పనిచేసి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సైకో జగన్‌రెడ్డి చేతుల్లో నుంచి విముక్తి కలి ్పంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే తేదేపా ప్రకటించిన ఆరు భవిష్యత్తు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదే విధంగా గత తేదేపా హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2014 నుండి 2019 వరకు రూ.214లక్షలతో చిన్నరాజుపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు అదే విధంగా రూ.83లక్షలు రైతు రుణమాఫీ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రూ.155లక్షలతో యాగంటిపల్లె గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు, రూ.147లక్షల రైతు రుణమాఫీ, రూ.42లక్షల పొదుపు మహిళల రుణమాఫీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి జరగకపోగా వెనక్కుపోయిందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు చిన్నరాజుపాలెం నరసింహులు, రామాంజనేయులు, చంద్రమోహన్, యాగంటిపల్లె బండి మౌలీశ్వరరెడ్డి, శివశంకర్‌రెడ్డి, మల్లేష్‌రెడ్డి తదితర తేదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, బీసీ కుటుంబ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## 21న నంద్యాలలో బిజెపి సమావేశం

- రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరీ రాక



**ఆళ్లగడ్డ, జనవరి 19, ప్రభాతవార్త:** ఈనెల 21వ తేదిన నంద్యాలలో బిజెపి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల బూత్ కమిటీల సమావేశం జరుగుతుంది. సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ రానున్నారని ఆళ్లగడ్డ తాలూక బిజెపి నాయకులు, కార్యకర్తలు బూత్ కమిటీల సభ్యులు హాజరయి సమావేశాని ్న విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ తాలూక బిజెపి ఇంచార్జీ భూమా కిశోర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల సౌజన్యఫంక్షన్‌హాల్‌లో ఆదివారం 11 గంటలకు బిజెపి జిల్లా బూత్‌కమిటీల సమావేశం జరుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరీ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిబూత్ కమిటీలతో చర్చించి దిశానిర్ధేశం చేస్తారన్నారు. ఆళ్లగడ్డ తాలూకలో బూత్‌కమిటీలు 80 శాతం పూర్తి అయ్యాయన్నారు. బూత్ కమిటీ సభ్యులందరు విజయవంతం చేయాలని కోరారు. వైసీపీ అరాచకపాలనను గద్దె దింపాలంటే అన్ని పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపి, టిడిపి, జనసేన పొత్తులతో ఎన్నికల నిర్వహణ ఉంటుందని భావిస్తున్నాని బిజెపి అదిష్ఠానం నిర్ణయం ప్రకారం ముందుకు సాగుతామన్నారు. పొత్తులో భాగంగా ఆళ్లగడ్డ అసెంబ్లీ టిక్కెట్‌కు బిజెపికి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే మూడు రోజుల క్రితం అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవంలో జరిగిన దుర్ఘటన చాల బాధకరమన్నారు. ఇంత పెద్ద ఉత్సవంలో కనీసం అంబులెన్స్, డాక్టర్లు, వైద్యసౌకర్యం అందుబాటులో లేకపోవడం ఆళ్లగడ్డ శాసనసభ్యుల వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఈదుర్ఘటనలో ఒకనాయకుడు చనిపోతే ప్రతిపక్షాలు నోరుమెదపలేదని అధికారపక్షం ప్రతిపక్షం నాయకులు ప్రోటోకాల్ కోసం అరాటపడుతున్నారు తప్ప కనీస వసతులను గాలికివదిలేశారన్నారు. ఆళ్లగడ్డలో పార్టీలు ముఖ్యం కాదని నాకు మాత్రం ప్రజాసేవే ముఖ్యమని ఆదిశగా ముందుకు సాగుతానని ఆయన తెలిపారు.

## జగనన్న కాలనీలో నిధులు దుర్వినియోగం

:- ఏపి ఎమ్మార్పీఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ

**తుగ్గలి, జనవరి 19, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో జగనన్న కాలనీ పేరుతో రూ.18లక్షల నిధుల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగపరచి రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్, ఎన్ఆర్ఈజిఎస్, విద్యుత్ శాఖల అధికారులు అవినీతి అక్రమాలకు సహకరించారని అలాంటి అధికారులపై విచారణ చేపట్టి క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్ సృజనకు వినతిపత్రం అందచేసినట్లు ఏపి ఎమ్మార్పీ ఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ బొందిమడుగుల గ్రామంలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకునేందుకు జగనన్న కాలనీ పేరుతో సౌకర్యం లేని చోట 13మంది నిరుపేదలకు మాత్రమే లేఔట్లలో స్థలాన్ని కేటాయించారని కాలనీ డెవలప్‌మెంట్ పేరుతో రాళ్లు తీయించి చదును చేసి గ్రావెల్ రోడ్డు ద్వారా నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, పచ్చతో రణం కార్యక్రమాల ద్వారా భారీ అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. దీంతో అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ యువసేన నాయకులు బొందిమడుగుల వద్దే రంగస్వామి, రంగస్వామి ఆచారి, తెలుగు శ్రీరాములు తదితరులున్నారు.

